
రహ్మత్ నగర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్


కళ్యాణ్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏఐసీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పీపీ రవిశేఖర్‌రెడ్డి, నాయకులు విజయ్ కుమార్, నాగరాజు, అవినాష్, భరత్ కుమార్ దివాకర్ తదితరులు


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు


మహనీయుల చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, బీజేపీ నాయకుడు కాడి బోజిరెడ్డి

పీడిత ప్రజలకు స్ఫూర్తిదాత అంబేడ్కర్


ఎర్రగడ్డ ప్రేమ్ నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నవీన్‌యాదవ్, దళిత నాయకులు ఎర్ర కృష్ణ కుమార్, పోతురాజు నర్సింగ్ రావు ఎస్ఎస్‌కె ఆకాష్, శివకుమార్ నరేందర్‌గౌడ్


ఖైరతాబాద్ గణపతి ప్రాంగణంలో నివాళులర్పిస్తున్న గజ్జెల గణేష్, వెంకటస్వామి, కమ్మరి వెంకటేష్, వెంకటేష్ యాదవ్, గజ్జెల ఆనంద్, పిట్ల కృష్ణ


బేగంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్‌యాదవ్


మోతీనగర్ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ప్రతినిధులు

బంజారాహిల్స్/యూసుఫ్‌గూడ/వెంగళరావునగర్/బోరబండ/బేగంపేట/ఖైరతాబాద్/ఎర్రగడ్డ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పీడిత వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్ధంగా హక్కులను ప్రసాదించిన స్ఫూర్తిదాత డాక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 69వ వర్ధంతి సందర్భంగా యూసుఫ్‌గూడ బస్తీలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే కుల నిర్మూలన సిద్ధాంతాన్ని ఏకీభవించి సామాజిక న్యాయ సిద్ధాంతం కోసం అంబేడ్కర్ కృషి చేశారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు నగర అధ్యక్షుడు మీసం లవకుమార్, దళిత నాయకులు పాల్గొన్నారు. రహ్మత్ నగర్ చౌరస్తా, కార్మికనగర్ చౌరస్తా, ఎస్పీఆర్ హిల్స్ రెండు బొమ్మల కూడలి, ఆరోగ్య నగర్ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళులర్పించారు. మోతీనగర్ కూడలిలోని విగ్రహం వద్ద అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై భీమ్ యాదగిరి, బోరబండ డివిజన్ అధ్యక్షుడు పావనం శివశంకర్ మాల(బొట్టు శివ తదితరులు నివాళులర్పించారు. ఎర్రగడ్డలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ శివశంకర్, నాయకులు యశ్వంత్, శాంతప్ప, శ్రీను మల్లేష్, రాజేష్ సాహూ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా నివాళి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం హైడ్రా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నివాళులర్పించారు. భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, అవకాశాలను అందించేలా నడిపించిందన్నారు. సమాజంలోని ప్రతీ వ్యక్తి ఎదగాలనే ఆయన సంకల్పం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో న్యాయం, సమానత్వం, ప్రజాసేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.


బేగంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేత టి.శ్రీహరి, నాగేష్, సత్తయ్య తదితరులు


వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దేదీప్యవిజయ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు


ఫిలింనగర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తదితరులు


జీవీకే మాల్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్


బోరబండ బలహీన వర్గాల కాలనీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా


మధురానగర్ కాలనీ జి-బ్లాక్‌లో రహదారి, ఫుట్‌పాత్‌పై చెట్లకొమ్మలు

చెట్లకొమ్మలు తొలగించేది ఎన్నడు?

వెంగళరావునగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీలోని జి-బ్లాక్‌లో వారం రోజుల క్రితం విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని చెట్లకొమ్మలను విద్యుత్ శాఖ సిబ్బంది కొట్టేశారు. రోజులు గడుస్తున్నా వాటిని తొలగించడం మరిచారు. సంబంధిత విభాగం అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని కాలనీ ప్రధాన కార్యదర్శి కోడె సాంబశివరావు తెలిపారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తలసాని

అవసరాలకు అనుగుణంగా పార్కు అభివృద్ధి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సనత్‌నగర్‌లోని కోవెల్ స్కూల్ గ్రౌండ్ పార్కులో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. పార్కులో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి స్థానికులతో మాట్లాడారు. దెబ్బతిన్న పాత్‌వేలను గుర్తించి వాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఓపెన్ జిమ్, పలు రకాల పూల మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. పార్కులో లైట్లు వెలిగేలా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులతోపాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, నాయకులు ఖలీల్‌బేగ్ పాల్గొన్నారు.

శాస్త్రినగర్ బస్తీ సమస్యలను పరిష్కరించాలి

ఎర్రగడ్డ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ శాస్త్రినగర్ బస్తీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను బస్తీవాసులు కోరారు. శనివారం వారు శాస్త్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సమస్యలను వివరించారు. డ్రైనేజీ, తాగునీరు, సీసీ రోడ్ల ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎం.సత్యనారాయణ, పి.అంజయ్య, జి.వెంకటేష్, ఎం.రమేష్ తదితరులు ఉన్నారు

10న సోమాజిగూడలో కవిత పర్యటన

బేగంపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఈనెల 10వ తేదీన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పర్యటించనున్నట్లు సోమాజిగూడ డివిజన్ జాగృతి కన్వీనర్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. సోమాజిగూడ డివిజన్‌లోని ఎం.ఎస్ మక్తా, అమీర్‌పేట మార్కెట్ తదితర ప్రాంతాల్లో కవిత పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటారని ఆమె తెలిపారు. కవిత పర్యటనను విజయవంతం చేయాలని జాగృతి కార్యకర్తలను, ప్రజలను కోరారు.


పేషంట్ బ్లడ్ మేనేజ్‌మెంట్ సదస్సులో పలువురు వైద్యులు

పేషంట్ బ్లడ్ మేనేజ్‌మెంట్‌పై సదస్సు

నిమ్స్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో 'ఆప్టిమైజింగ్ ట్రాన్స్‌ఫ్యూజన్ ప్రాక్టీసెస్' సేఫర్ క్లినికల్ ఔట్‌కమ్స్ కోసం పేషంట్ బ్లడ్ మేనేజ్‌మెంట్ స్ట్రాటజీ అనే అంశంపై శనివారం నిమ్స్ ఆస్పత్రిలో సదస్సు జరిగింది. అత్యవసర విభాగం ట్రామా ఆడిటోరియంలో జరిగిన సదస్సులో కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్‌పై చర్చించారు. సదస్సుకు నిర్వహణ కార్యదర్శిగా డాక్టర్ కందుకూరి మహేష్ కుమార్ వ్యవహరించారు. పాథాలజీ విభాగం అదనపు ప్రొఫెసర్ డాక్టర్ తార రోషిణిపాల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సుధీర్ కుమార్ ట్రాన్స్‌ఫ్యూజన్ కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.


బోరబండ పీలీ దర్గా వద్ద తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

ఆపరేషన్ కవచ్.. 12 ద్విచక్ర వాహనాలు సీజ్

బోరబండ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ ఆదేశాల మేరకు చేపట్టిన ఆపరేషన్ కవచ్‌లో భాగంగా బోరబండ పీలీదర్గా వద్ద పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజాము వరకు డ్రోన్ కెమెరా వినియోగించి వాహనాల తనిఖీలు నిర్వహించారు. మత్తు పదార్థాలు, మారణాయుధాలు, దాడికి వినియోగించే పరికరాలు తరలిస్తున్నారా? అని పరిశీలించారు. నెంబర్ ప్లేట్లు లేని 12 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు చూపిస్తే ఆ వాహనాలను సంబంధిత యజమానులకు అప్పగిస్తామని పోలీసులు చెప్పారు. వాహనాల తనిఖీలను వెస్ట్‌జోన్ డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్, ఎస్.ఆర్.నగర్ ఏసీపీ రాఘవేంద్రరావు పర్యవేక్షించారు. బోరబండ ఠాణా ఎస్.హెచ్.ఓ. ఎం.సురేందర్, డీఐ జి.సైదులు, ఎస్.ఐలు ఎ.నాగేంద్రబాబు, కాశయ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేక్షకులను అలరించిన భరత నాట్య ప్రదర్శన

హైటెక్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం మైసూరుకు చెందిన నాట్యగురువు డాక్టర్ పద్మశ్రీ శిష్య బృందం భరత నాట్య ప్రదర్శనలో ప్రభో గణపతి, హరికుండియా, మైసూర్ జతి, ఈషనే కైలాస వాస రేయ్, సుందర మోహన, త్రిమాత కౌతం, దేవర్ణమా, కంజకళయాదాక్షి, శ్రీమన్నారాయణ అనే అంశాలను షామిత, లీల, సనవి శ్రీనివాస, మనస్వి, ధాత్రి, కృషిక, ఆద్య, ఇంచారా ప్రదర్శించి మెప్పించారు.


భరతనాట్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు


విద్యార్థినులను అభినందిస్తున్న విశ్రాంత ఐఏఎస్ సుజాత రావు, శిరీష

విద్యార్థి నిత్య పరిశోధకుడిగా మారాలి

యూసుఫ్‌గూడ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తరగతి గదిలో విద్యార్థి కొత్త విషయాలను తెలుసుకుంటూ నిత్య పరిశోధకుడిగా మారాలని విశ్రాంత ఐఏఎస్.సుజాతరావు అన్నారు. శనివారం శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్‌లో విజ్ఞాన పూర్వ ప్రదర్శన నాలెడ్జ్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ఆమె పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు



ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో పర్యటిస్తున్న విద్యుత్ అధికారులు

బేగంపేట, డిసెంబరు 6 (ఆంధ్ర జ్యోతి): విద్యుత్ ప్రమాదాల నివారణతో పాటు జీరో అంతరాయాలే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. శనివారం ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా బేగంపేట డివిజన్‌లోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్, బంజారాహిల్స్ ఎస్ఈ నరసింహులు, గ్రీన్‌ల్యాండ్ డీఈ కృష్ణారావు, ఏడీఈ కిషోర్‌కుమార్, బేగంపేట ఏఈ సాయి కుమార్ తదితరులు పర్యటించారు. ఇక్కడ ఉన్న ఎల్టీ నెట్‌వర్క్‌ను పరిశీలించారు. విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న స్టార్, ఇంటర్ నెట్ కేబుల్స్ మార్చడంతో పాటు విద్యుత్ తీగలు, జాయింట్లు ఉన్న కేబుల్స్‌లను గుర్తించి మార్చాలని వారు ఆదేశించారు. ట్రాన్స్ ఫార్మర్ వద్ద ప్రమాదాల నివారణకు డివిజన్‌లోని తాతాచారీ కాలనీలో తొలిసారిగా 'పోల్ మౌంటెడ్ ట్రాన్స్‌ఫార్మర్'ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఇదే తరహా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు.


పడిపూజలో జయంత్ కన్నె స్వామి, మాజీ కార్పొరేటర్లు సదాశివ యాదవ్, మనోహర్ తదితరులు

సారథినగర్‌లో ఘనంగా పడిపూజ

ఎర్రగడ్డ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సారథినగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, మణి గురుస్వామి ఆధ్వర్యంలో జయంత్ కన్నె స్వామి శనివారం పడిపూజ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్లు కంచర్ల సదాశివ యాదవ్, కిలారి మనోహర్ మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం రాజు, మణి గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం సారథినగర్‌లో పడిపూజ ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భజన మండలి మణి గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం, అయ్యప్ప పాటలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్పస్వాములు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, దూడల రవిగౌడ్ గురు స్వామి, సుబ్బారెడ్డి నాయుడు, వీరేందర్‌రెడ్డి, అశ్విన్ పాల్గొన్నారు.

పేదలకు బ్లాంకెట్ల పంపిణీ


పేదలకు బ్లాంకెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, ట్రస్టు చైర్మన్ మహేష్ యాదవ్ తదితరులు

ఖైరతాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సంవత్సరంలో ఒక నెల పూర్తి ఆదాయాన్ని పేదల కోసం కేటాయించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న శివలాల్ యాదవ్ ట్రస్టు చైర్మన్ మహేష్ యాదవ్‌ను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అభినందించారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. శివలాల్ యాదవ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం పేదలకు, రోడ్లపై నిద్రిస్తున్న వారికి అభాగ్యులకు దాదాపు 500 మందికి బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని శనివారం ఖైరతాబాద్ గ్రంథాలయం వద్ద ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ సంగీతా యాదవ్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం ఉన్న వారు కొంత ఖర్చు చేయాలని కోరారు. ట్రస్టు చైర్మన్ ఎం మహేష్ యాదవ్ మాట్లాడుతూ తాను పేదరికం నుంచే ఎదిగానని, పేదల కష్టాలు తెలిసిన వాడిగా బతినంత వరకు సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమున్న పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ యాదవ్, యాదయ్య, మల్లిఖార్జున్, రాజు, సుధాకర్, రాజేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాంతం, విలువల కోసం బతికిన సీనియర్ జర్నలిస్ట్


ఎం.రంగాచార్యులు చిత్రపటానికి నివాళులర్పించిన ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, విజయ్ కుమార్‌రెడ్డి, రమేష్, తదితరులు

పంజాగుట్ట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నమ్మిన సిద్ధాంతం, విలువలు, ధర్మం కోసం బతికిన వ్యక్తి సీనియర్ జర్నలిస్ట్ ఎం.రంగాచార్యులు అని ప్రెస్‌క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. ప్రెస్‌క్లబ్ హైదరాబాద్, టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం ఇటీవల మృతిచెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎం.రంగాచార్యులు సంస్మరణ సభ జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ హేమ సుందర్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, విజయ్ కుమార్ రెడ్డి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి వరికుప్పల రమేష్, పలువురు పాత్రికేయులు ఎం.రంగాచార్యులు చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రెస్ క్లబ్ గుర్తింపుపై గత ఎన్నికల సమయంలో బయటి వ్యక్తులు దాడి చేసినప్పుడు రంగాచార్యులు ఎంతో ధైర్యంగా నిలబడ్డారని అన్నారు. కార్యక్రమంలో రంగాచార్యులు కూతురు పల్లవి, మనవడు ఆకాష్, కుటుంబ సభ్యులు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ,జర్నలిస్ట్ సంఘాల నాయకులు, ప్రెస్‌క్లబ్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు

- ప్రారంభించిన ఏసీపీ సంజయ్‌కుమార్


మాట్లాడుతున్న సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్

ఖైరతాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు ఇష్టమైన ఆటలను ఆడుతూ సరదాగా గడపాలని సైఫాబాద్ ఏసీపీ ఆర్.సంజయ్‌కుమార్ సూచించారు. సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో నడుస్తున్న సరస్వతీ విద్యామందిర్ పాఠశాలల ఆటల పోటీలు ఖైరతాబాద్ ఎస్‌వీఎం పాఠశాలలో జరిగాయి. విద్యార్థులు బ్యాండ్ వాయిద్యాలు, పరేడ్‌లు నిర్వహించి స్వాగతించగా ఏసీపీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతీ విద్యామందిరాల్లో విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, సాంప్రదాయాల కొనసాగింపుతోపాటు సదాచారాన్ని ప్రత్యేకంగా నేర్పుతుండడం విశేషమన్నారు. దాదాపు 300 మంది విద్యార్థులు పరుగుపందాలు, కబడ్డీ, ఖోఖో, బాడ్మింటన్, చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్, యోగాసనాలు, వాలీబాల్, టెన్నికాయిట్, స్కేటింగ్‌రోల్ తదితర ఆటల పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయల్ ఖన్నా, కో-ఆర్డినేటర్ జగదీష్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుడు సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆలయ ట్రస్టు సభ్యులు

హనుమాన్ ఆలయానికి ప్రహారి నిర్మించాలి

అడ్డగుట్ట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్‌లోని పహాడి హనుమాన్ ఆలయ భూములు కబ్జాకు గురవుతున్నాయని, వెంటనే ప్రహారి గోడ నిర్మించాలని ఆలయ చైర్మన్ మేకల లక్ష్మణప్రసాద్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఆయనను కలిసి లక్ష్మణప్రసాద్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ మాట్లాడుతూ, ఆలయ భూములు కబ్జాకు గురవుతున్నాయన్నారు. వెంటనే ఈ విషయాన్ని దేవాదాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని సంతోష్‌ను ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న గురుస్వాములు, భక్తులు

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

బౌద్ధనగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్ కనకదుర్గ ఆలయంలో శనివారం అయ్యప్పస్వామి పడిపూజ కనుల పండువగా జరిగింది. గురుస్వామి అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ పడిపూజలో అయ్యప్ప స్వాములు పాల్గొని ప్రత్యేక భజనలు, పాటలను పాడారు. స్థానిక భక్తుడు శ్రీనివాస్‌సాగర్ సహకారంతో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు కుంచాల ఏడుకొండలు, సతీష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ నాటికి ప్రహరీ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

● బీఆర్ఎస్ నాయకుడు పవన్‌కుమార్‌గౌడ్



ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, పోలీసులు

పద్మారావునగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బోయగుడా క్రిష్టియన్ శ్మశాన వాటిక వద్ద నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను క్రిస్మస్ నాటికి పూర్తి చేయాలని బీఆర్ఎస్ పార్టీ పద్మారావునగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు పోలీసులతో కలసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్మశానవాటిక పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్‌డీపీ నిధుల నుంచి దాదాపుగా రూ.1.8కోట్ల నిధులను ప్రహరీ గోడ, టాయిలెట్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే నిధులు కేటాయించారని గుర్తు చేశారు. ఈ నెల 20లోగా అన్ని పనులు పూర్తి చేయాలని ఏఈ అఖిల్‌ను ఆయన కోరారు. ప్రహరీ గోడ బోయగుడా ప్రధాన దారికి పక్కన ఉండడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది అవుతుందని, దాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను రాత్రి వేళల్లో తొందరగా పూర్తి చేయాలని చిలకలగూడ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ జగన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం ట్రాఫిక్ సీఐ జగన్‌రెడ్డి, డీఐ మోహన్‌బాబులను కమిటీ అధ్యక్షుడు జయరాజ్ సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రవికుమార్, లక్ష్మీపతి, మహేశ్, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్, సుధాకర్‌రెడ్డి, శ్రీరాములు, హరిచారి తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అవసరాలకు అనుగుణంగా పార్కు అభివృద్ధి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సనత్‌నగర్‌లోని కోవల్ స్కూల్ గ్రౌండ్ పార్కులో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. పార్కులో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి స్థానికులతో మాట్లాడారు. దెబ్బతిన్న పాత్‌వేలను గుర్తించి వాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఓపెన్ జిమ్, పలు రకాల పూల మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. పార్కులో లైట్లు వెలిగేలా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులతోపాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, నాయకులు ఖలీల్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ సబితాకిషోర్‌తో కలిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

అల్వాల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వెంకటాపురం డివిజన్‌లోని మానస సరోవర్, ప్రకాష్‌నగర్ మజీద్ వద్ద రూ.19 లక్షలతో నిర్వహిస్తున్న అంతర్గత రోడ్ల పనులకు శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు రామ్‌రెడ్డి, సంజీవ్, శ్రీనివాస్, కమలేష్, వేంకటేశ్వర్‌రావు, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

10న సోమాజిగూడలో కవిత పర్యటన

బేగంపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఈనెల 10వ తేదీన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పర్యటించనున్నట్లు సోమాజిగూడ డివిజన్ జాగృతి కన్వీనర్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. సోమాజిగూడ డివిజన్‌లోని ఎం.ఎస్ మక్తా, అమీర్‌పేట మార్కెట్ తదితర ప్రాంతాల్లో కవిత పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటారని ఆమె తెలిపారు. కవిత పర్యటనను విజయవంతం చేయాలని జాగృతి కార్యకర్తలను, ప్రజలను కోరారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేష్, టీఎన్ శ్రీనివాస్



బౌద్ధనగర్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ తదితరులు



పార్శీగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి డప్పు మల్లికార్జున్ తదితరులు



బోయినపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, జంపన తదితరులు



బోయినపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బోయినపల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్‌బాబుగౌడ్



రాణిగంజ్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సుచిత్ర, బీజేపీ నేత దుర్గాప్రసాద్

అంబేడ్కర్ జీవితం ఆదర్శనీయం

సికింద్రాబాద్/ బౌద్ధనగర్/ పద్మారావునగర్/ రాంగోపాల్‌పేట్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడిచి దేశాభ్యున్నతికి పాటుపడాలని వక్తలు పిలుపునిచ్చారు. సమాజంలో అంటరానితనం నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా కృషి చేసిన అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని, భరత జాతి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన ఆవశ్యకత ఉందని వారు అభిప్రాయపడ్డారు. డా. బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని అడ్డగుట్ట, సీతాఫల్‌మండి, బౌద్ధనగర్, పద్మారావునగర్‌లోని రాంగోపాల్‌పేట లోని ప్రధాన కూడళ్లు, కాలనీలు, బస్తీల్లో అంబేడ్కర్ విగ్రహానికి, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కేశవరెడ్డి, రామకృష్ణ, మహేశ్వర్‌రెడ్డి, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు బాణుక నర్మద మల్లికార్జున్, బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగీరు ఆనంద్‌బాబుగౌడ్, మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, కార్పొరేటర్లు లింగాని ప్రసన్నలక్ష్మి, చీర సుచిత్ర, కంది శైలజ, కూర్మ హేమలత, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు, కులసంఘాల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ ఆస్పత్రి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. వాణి, ఆర్ఎంఓ డా.శేషాద్రి తదతరులు



తుకారాంగేట్ చౌరస్తాలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



సీతాఫల్‌మండి అంబేడ్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి తదితరులు



లాలాపేట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి తదితరులు



లాలాపేట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

మారేడుపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తున్నారని బీజేపీ మహాకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ అన్నారు. డా. బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఓల్డ్ మారేడుపల్లిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 30 మంది రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంజీవని బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాయకులు హరిప్రసాద్, విజయానంద్, చంద్రశేఖర్, సతీష్, జితేంద్ర, శాలిని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాయిఈశ్వరాచారిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే



సాయిఈశ్వరాచారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సామల హేమ తదితరులు



సాయిఈశ్వరాచారి మృతికి సంతాపం తెలియజేస్తున్న విశ్వకర్మ సంఘం సభ్యులు

బౌద్ధనగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సాయి ఈశ్వరాచారి ఆత్మహత్య కచ్చితంగా ప్రభుత్వ హత్యేనని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ అన్నారు. శనివారం సీతాఫల్‌మండి చౌరస్తాలో సాయి ఈశ్వరాచారి చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కావడం లేదని జగద్గిరిగుట్టకు చెందిన సాయిఈశ్వరాచారి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం సాయిఈశ్వరాచారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఆయన కుటుంబానికి భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారి అనిల్‌కుమార్, ప్రసాద్, అనిత, లక్ష్మి, సుజాత, విజయలక్ష్మి, అరుణ, రాజేశ్వరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ బజార్‌లో బంద్..

రాంగోపాల్‌పేట్: బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలని నిరసిస్తూ సాయిఈశ్వరాచారి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం జనరల్ బజార్‌లో విశ్వకర్మ సంఘం సభ్యులు బంద్ పాటించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి విశ్వకర్మ సంఘం తరపున సేకరించిన రూ.1.20లక్షల ఆర్థిక సాయాన్ని సాయి కుటుంబ సభ్యులకు అందించారు. సంఘం అధ్యక్షుడు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి బాస్కరాచారి, ఉపాధ్యక్షుడు చక్రపాణి, కోశాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత: ఇద్దరి అరెస్ట్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రైలులో ఒడిషా నుంచి సికింద్రాబాద్ మీదుగా మహారాష్ట్రకు గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచి రైల్వే పోలీసులు 7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్ జీఆర్‌పీ పీఎస్‌లో శనివారం మీడియా సమావేశంలో రైల్వే డీఎస్పీ జావెద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్‌గౌడ్ వివరాలను వెల్లడించారు. ఒడిషా రాష్ట్రం గంజాం జిల్లా షేహఘడ్ గ్రామానికి చెందిన మున పృష్టి(20), టికాస్‌కుమార్‌బారిక్(23) ఇద్దరు మంచి స్నేహితులు. పృష్టి ముంబయిలో పనిచేస్తుండగా భేరంపూర్‌కు చెందిన జయేష్, ఘబంలకు పరిచయమయ్యాడు. వీరికి గంజాయి కావాలని మున పృష్టి, టికాస్‌కుమార్‌లను కోరారు. దీంతో భేరంపూర్‌లో ఉన్న ఆశీష్‌తో మాట్లాడి కిలో రూ.5వేలకు ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్సుగా కిలోకు రూ.15 వేలు పంపించారు. ఈ క్రమంలో పృష్టి, టికాస్‌కుమార్ ఇద్దరు కలిసి సూరత్‌కు వెళ్లారు. అనుకున్న ప్రకారం ఆశీష్ దగ్గరి నుంచి 7కిలోల గంజాయి కొని ఈ నెల 4న బెర్హంపూర్ స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. శుక్రవారం ఈ రైలు సికింద్రాబాద్ స్టేషన్‌లో ఆగగా, ఈ క్రమంలో రైల్వే సీఐ సాయిఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సై మాధవ్, ఆర్పీఎఫ్ ఎస్ఐ సుబ్బారెడ్డితో పాటు జీఆర్‌పీ, ఆర్పీఎఫ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఓ బోగీలో భారీ ట్రాలీ సూట్‌కేస్‌పై అనుమానం వచ్చి తనిఖీ చేయగా అందులో గంజాయి లభించింది. దీంతో మున పృష్టి, టికాస్ కుమార్ బారిక్‌లను రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. తాము ఆశీష్ అనే వ్యక్తి నుంచి కొన్నామని బేరంపూర్‌లో ఉన్న జయేష్, ఘబుంలకు విక్రయించేందుకు తీసుకెళుతున్నట్లు ఒప్పుకున్నారు. ముందుగా ఇద్దరిని అరెస్ట్ చేసి వీరి నుంచి ఏడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆశీష్, జయేష్, ఘబంల కోసం పోలీసులు గాలిస్తున్నారు.



విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

తుకారాంగేట్‌లో గంజాయి సరుకు పట్టివేత

అడ్డగుట్ట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్ చౌరస్తాలో పోలీసుల తనిఖీలో ఇద్దరు వ్యక్తుల నుంచి గంజాయి సరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తుకారాంగేట్ సీఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం తుకారాంగేట్ పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి సంగీత్ మీదుగా తుకారాంగేట్ వైపు వచ్చిన ఆటోను ఆపి తనిఖీ చేయగా సాయికుమంలక్ష్య (19), మల్కాజిగిరికి చెందిన చందు అనే వ్యక్తుల నుంచి 850 గ్రాముల గంజాయి లభ్యమైంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి 850 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

బేగంపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రయాదాల నివారణతో పాటు జీరో అంతరాయాలే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. శనివారం ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా బేగంపేట డివిజన్‌లోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో మెట్రో జోన్ ఛీఫ్ ఇంజనీర్ ప్రభాకర్, బంజారాహిల్స్ ఎస్ఈ నరసింహులు, గ్రీన్‌ల్యాండ్ డీఈ కృష్ణారావు, ఏడీఈ కిషోర్‌కుమార్, బేగంపేట ఏఈ సాయి కుమార్ తదితరులు పర్యటించారు. ఇక్కడ ఉన్న ఎల్టీ నెట్‌వర్క్‌ను పరిశీలించారు. విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న స్టార్, ఇంటర్ నెట్ కేబుల్స్ మార్చడంతో పాటు విద్యుత్ తీగలు, జాయింట్లు ఉన్న కేబుల్స్‌లను గుర్తించి మార్చాలని వారు ఆదేశించారు. రానున్న రోజుల్లో మరిన్ని ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు.



ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో పర్యటిస్తున్న విద్యుత్ అధికారులు

బోయినపల్లి మార్కెట్ యార్డులో నగదు చోరీ

బోయినపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి మార్కెట్ యార్డులో శుక్రవారం రాత్రి ఓ కమిషన్ ఏజెంట్ దుకాణంలో దొంగతనం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్కెట్ యార్డులోని శంకర్‌కు చెందిన మహేశ్వరం బాగాలింగం ట్రేడర్స్ (ఎంబీటీ) బీ56 దుకాణానికి వివిధ రాష్ట్రాల నుంచి కూరగాయలు వస్తుంటాయి. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి వ్యాపారం ముగించుకున్న బాధితుడు శంకర్ చత్తీస్‌ఘడ్ నుంచి కూరగాయలు తీసుకువచ్చే రైతులకు ఇవ్వడానికి దుకాణంలోని బీరువా లాకర్‌లో డబ్బు భద్రపరిచి వెళ్లిపోయాడు. రాత్రి రావాల్సిన గుమస్తా అయ్యప్ప పూజకు వెళ్లి ఆలస్యంగా వచ్చాడు. లోపలికి వెళ్లి చూడగా పైన ఉన్న గది తలుపులు తీసి ఉన్నాయి. అనుమానం వచ్చి పైకి వెళ్లి చూసేసరికి గదిలో ఉన్న బీరువా తెరిచి లాకర్ విరిగిపోయి ఉంది. అనుమానం వచ్చిన గుమస్తా విషయాన్ని తన యాజమానికి తెలిపాడు. వెంటనే అక్కడకు చేరుకున్న యాజమాని అందులో ఉన్న 2.53 లక్షల రూపాయలు చోరికి గురయినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించగా ఓ వ్యక్తి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. దీంతో కేసు నమోదు చేసుకున్న తిరుమలగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన రవిశంకర్

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగం రావడం లేదని ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మౌలాలి రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. సైనిక్‌పురి వాయిపూరి ప్రాంతానికి చెందిన ఐసోల రవిశంకర్(30) ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేసి రిజైన్ చేశాడు. ఆ తరువాత తనకు ఎక్కడ ఉద్యోగం రాకపోవడంతో మానసికంగా కుంగిపోయాడు. శనివారం అతని స్నేహితులు శ్రీధర్, శైలేష్, జగన్‌లు రవిశంకర్ వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు. ముగ్గురు బైకుపై వెళుతుండగా మౌలాలి రైల్వేస్టేషన్ వాయిపురి రైల్వే గేట్ వద్ద గేటు పడింది. ఈ క్రమంలో బైకుపై వెనుక కూర్చున్న రవిశంకర్ మనస్తాపంతో మౌలాలి వైపు నుంచి వస్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఉద్యోగం రాలేదనే రవిశంకర్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

శాస్త్రినగర్ బస్తీ సమస్యలను పరిష్కరించాలి

ఎర్రగడ్డ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ శాస్త్రినగర్ బస్తీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను బస్తీవాసులు కోరారు. శనివారం వారు శాస్త్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సమస్యలను వివరించారు. డ్రైనేజీ, తాగునీరు, సీసీ రోడ్ల ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సత్యనారాయణ, అంజయ్య, వెంకటేష్, రమేష్ తదితరులు ఉన్నారు.



బోరబండ పీలీ దర్గా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఆపరేషన్ కవచ్.. 12 ద్విచక్ర వాహనాలు సీజ్

బోరబండ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ ఆదేశాల మేరకు చేపట్టిన ఆపరేషన్ కవచ్‌లో భాగంగా బోరబండ పీలీదర్గా వద్ద పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజాము వరకు డ్రోన్ కెమెరా వినియోగించి వాహనాల తనిఖీలు నిర్వహించారు. మత్తు పదార్థాలు, మారణాయుధాలు, దాడికి వినియోగించే పరికరాలు తరలిస్తున్నారా? అని పరిశీలించారు. నెంబర్ ప్లేట్లు లేని 12 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు చూపిస్తే ఆ వాహనాలను సంబంధిత యజమానులకు అప్పగిస్తామని పోలీసులు చెప్పారు. వాహనాల తనిఖీలను వెస్ట్‌జోన్ డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్, ఎస్.ఆర్.నగర్ ఏసీపీ రాఘువేంద్రరావు పర్యవేక్షించారు. బోరబండ ఠాణా ఎస్.హెచ్.ఓ. ఎం.సురేందర్, డీఐ జి.సైదులు, ఎస్.ఐలు ఎ.నాగేంద్రబాబు, కాశయ్య సిబ్బంది పాల్గొన్నారు.